



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం,
డిసెంబరు 5, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 10 | వెల 4/-




# వణికించిన భూకంపం

**రాష్ట్రంలో 5.3 తీవ్రతతో కంపించిన భూమి.. ఉదయం 7.27కు ప్రకంపనలు**

**3 నుంచి 7 సెకన్ల వరకు ప్రభావం.. మేడారంలో 40 కి.మీ. లోతులో కేంద్రం**

**తెలుగు రాష్ట్రాల్లో పలుచోట్ల భూమి కంపించింది. దాదాపు 30 ఏళ్ల తర్వాత 5 కంటే ఎక్కువ తీవ్రతతో భూకంపం సంభవించింది. బుధవారం ఉదయం 7.27 గంటల సమయంలో ములుగులోని మేడారం కేంద్రంగా 3-7 సెకన్ల పాటు కొనసాగిన ప్రకంపనలతో కొన్ని చోట్ల ఇళ్ల గోడలు, నేల బీటలువారాయి. జనం భయంతో ఇళ్లు, అపార్ట్‌మెంట్ల నుంచి బయటకు పరుగులు తీశారు.**

తెలుగు రాష్ట్రాల్లో పలుచోట్ల భూమి కంపించింది. దాదాపు 30 ఏళ్ల తర్వాత 5 కంటే ఎక్కువ తీవ్రతతో భూకంపం సంభవించింది. బుధవారం ఉదయం 7.27 గంటల సమయంలో ములుగులోని మేడారం కేంద్రంగా 3-7 సెకన్ల పాటు కొనసాగిన ప్రకంపనలతో కొన్ని చోట్ల ఇళ్ల గోడలు, నేల బీటలువారాయి. జనం భయంతో ఇళ్లు, అపార్ట్‌మెంట్ల నుంచి బయటకు పరుగులు తీశారు. వాహనాలపై వెళ్తున్నవారు ఏం జరుగుతోందో తెలియక కంగారుపడ్డారు.

2లో

- హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి, వరంగల్,
- కరీంనగర్, నల్లగొండ జిల్లాలపై ప్రభావం
- ఏపీలోనూ పలు ప్రాంతాల్లో ప్రకంపనలు
- భయంతో ఇళ్ల నుంచి ప్రజల పరుగులు
- నేను కూడా ఆందోళనతో బయటకొచ్చా ములుగు కలెక్టర్ దివాకర
- వారంపాటు తదనంతర ప్రకంపనలు!



## మహారాష్ట్ర సీఎంగా ఫడ్నవీస్

- బీజేపీఎల్పీ నేతగా ఏకగ్రీవంగా ఎన్నిక
- నేడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం
- డిప్యూటీ సీఎంలుగా షిండే, అజిత్‌పవార్

## అబద్ధానికి అంగీలాగు వేస్తే అది రేవంత్‌రెడ్డి

**తొమ్మిదిన్నరేండ్లలో 4,26,499 కోట్లు అప్పు చేస్తే**

- 7 లక్షల కోట్లని గోబెల్సే సిగ్గుపడేలా అబద్ధాలు
- నాడు 74 శాతం అభివృద్ధి పనులకే ఖర్చు పెట్టినం
- 5,944 కోట్ల మిగులుతో రాష్ట్రాన్ని అప్పజెప్పినం
- కేవలం 11 నెలల్లో లక్ష కోట్ల అప్పు చేసింర్రు
- 60 ఏండ్ల అప్పును ఏడాదిలోనే దాటిన రేవంత్
- ఒక హామీ నెరవేర్చకుండా, కొత్త ప్రాజెక్టేదీ
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదీత




హైదరాబాద్: 'రేవంత్‌రెడ్డీ.. అప్పుల లెక్కలు కాదు.. హామీల లెకలు చెప్పు! వడ్డీల ముచ్చట్లు కాదు.. వాగ్దానాల ముచ్చట్లు చెప్పు! అప్పులపై అబద్ధాలాడటం కాదు.. దమ్ముంటే నీ అసమర్థ పాలనపై శ్వేతపత్రం విడుదల చెయ్యి!' అని బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ చేశారు. తాము తొమ్మిదిన్నరేండ్లలో రూ.4,26,499 కోట్ల అప్పు చేస్తే రూ.7 లక్షల కోట్లు అని గ్లోబెల్స్ కూడా సిగ్గుపడేలా రేవంత్‌రెడ్డి అబద్ధాలు చెప్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్మాణం, అభివృద్ధి పనుల మూలధన వ్యయానికే 74 శాతం నిధులు ఖర్చు చేసిందని,

2లో



## ప్రజల గొంతుకగా ప్రశ్నిద్దాం: వైఎస్ జగన్

- వైఎస్సార్‌సీపీ నేతలకు ఆ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ దిశా నిర్దేశం
- ఆరు నెలల్లోనే కూటమి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత
- ఇంతటి వ్యతిరేకత ఎప్పుడూ, ఎక్కడా చూడలేదు
- సూపర్ సిక్స్, సూపర్ సెవెన్.. గాలికెగిరిపోయాయి
- చెప్పిన అబద్ధాలు, చేసిన మోసాలు ప్రజల్లో కోపంగా మారాయి..
- ప్రజలు ప్రశ్నించే పరిస్థితి వచ్చింది
- రైతులు, విద్యార్థులు, అన్ని వర్గాల వారు ఇబ్బంది పడుతున్నారు
- అయినా నిరసన వ్యక్తం చేసే పరిస్థితి లేదు
- ప్రశ్నించే వారిపై తప్పుడు కేసులు పెడుతున్నారు

2లో

### పోలవరం భూసేకరణ, పునరావాసం

## బకాయిలు విడుదల



**భూసేకరణల కోసం ప్రభుత్వం రూ. 996 కోట్లను విడుదల**

**డిసెంబర్ రెండో వారంలో చంద్రబాబు పర్యటన**


అమరావతి,డిసెంబర్: పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో కీలకమైన పునరావాసం, పరిహారం, భూసేకరణల కోసం ప్రభుత్వం రూ. 996 కోట్లను విడుదల చేసింది. 2026నాటికి ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును ఒక యజ్ఞంలా, 2027 నాటికి నిర్మాణం పూర్తి చేసేలా సీఎం చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్టు మంత్రి నిమ్మల తెలిపారు. డిసెంబర్ రెండోవారంలో ముఖ్యమంత్రి పోలవరం ప్రాజెక్టును సందర్శించనున్నారు. అదేరోజు పోలవరం నిర్మాణానికి సంబంధించిన టైమ్ షెడ్యూల్ ను కూడా విడుదల చేయనున్నారు.

2లో



## కల్యాణ శోభితం

2లో




## ఏపీ విద్యార్థులకు గుడ్‌న్యూస్

అమరావతి: ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఏపీ ప్రభుత్వం గుడ్‌న్యూస్ తెలిపింది.

2లో

### హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ


## ఇంజనీరింగ్ సెంటర్



- నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పన, సైబర్ సేఫ్టీలో కీలకపాత్ర
- సీఎం రేవంత్‌తో గూగుల్ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ భేటీ
- 'జీఎస్ఈసీ' ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం
- హైదరాబాద్ ఐటీ, ఇన్నోవేషన్ హబ్ అవుతుందన్న సీఎం

హైదరాబాద్: దేశంలోనే మొట్టమొదటి 'గూగుల్ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ (జీఎస్ఈసీ)' హైదరాబాద్‌లో ఏర్పాటుకానుంది. ఈ మేరకు గూగుల్ కంపెనీతో రాష్ట్ర ప్రభుత్వం కీలక ఒప్పందం కుదుర్చుకుంది. హైదరాబాద్‌లో ఏర్పాటవుతున్న ఈ 'గూగుల్ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్'మొత్తంగా ఐదోదికాగా.. ఆసియా పసిఫిక్ జోన్‌లో టోక్యో తర్వాత ఇదే రెండో సెంటర్ కావడం గమనార్హం.

2లో




## దేవరకొండలో దళారులతో

# కుమ్మక్కైన బ్యాంక్ అధికారులు

**అమాయక రైతులను అడ్డగోలుగా మోసం చేస్తున్న దళారులు**

రైతుకులోను ఇప్పిస్తే 2000 నుండి 10000 వరకు వసూలు

దళారులకు దాసోహం అవుతున్న బ్యాంక్ అధికారులు

బ్యాంకుల ముందు దర్జాగా దళారుల అక్రమ దందా

రైతులకు సహకరించని బ్యాంక్ అధికారులు:


బ్యాంక్ అధికారులకు వాటాలు పంచుతున్న దళారులు

దళారులపై చర్యలు తీసుకోలేని బ్యాంక్ ఉన్నత అధికారులు:

దేవరకొండ డిసెంబర్ 04 వార్త మిర్రర్ : దేవరకొండ లో రైతులకు అందాల్సిన బ్యాంకు రుణాలపై దళారులు మోపయ్యారు. అడ్డదారుల్లో రైతుల రుణాలను అక్రమంగా దోచేయడానికి కాచుకు కూర్చున్నారు. రైతులకు అండగా నిలవాల్సిన బ్యాంకు అధికారులు కూడా దళారులకే వత్తాసు పలుకుతున్నారు.దేవరకొండ పట్టణం లో ఈ తతంగం జరగడం గత కొంతకాలంగా తీవ్ర విమర్శలకు తావిస్తోంది.

**దళారులతో కుమ్మక్కైన బ్యాంక్ అధికారులు:::::**

దేవరకొండ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతన్నలకు రుణమాఫీ చేయగా.. వివిధ బ్యాంకులు.. అన్నదాతలకు కొత్త రుణాలను అందిస్తున్నారు. ఇదే అదునుగా భావించిన దళారులు రైతుల లోన్ల దోపిడికి ఎత్తుగడ వేశారు. బ్యాంకులో రైతులు రుణాలు పొందాలంటే పలు పత్రాలు సమర్పించాల్సి ఉంటుంది. పట్టా పాస్ బుక్, పహాని, వన్ బీ, ఆధార్, బ్యాంక్ అకౌంట్ మొదలు ఇతరత్రా పత్రాలను బ్యాంకులో అధికారులకు సమర్పించాలి.వాటిని సమీక్షించి రైతులకు లోన్లు ఇవ్వాల్సిన బాధ్యత బ్యాంకు అధికారులది. కానీ.. రైతులు ఈ పత్రాలు అన్ని సమర్పించినా... లోన్లు ఇవ్వడంలో జాప్యం చేస్తున్నారు. పత్రాలు సరిగ్గా లేవనే కారణాలను చూపుతూ.. అప్లికేషన్స్ తిరస్కరిస్తున్నారు.అదే దళారుల నుంచి పత్రాలు వెళ్తే మాత్రం బ్యాంకు అధికారులు లోన్లు మంజూరు చేస్తున్నారు. దీంతో.. రైతులు దళారులను ఆశ్రయిస్తున్నారు. ఒక్కో రైతు నుంచి 2000 నుంచి మొదలు 10000 వేల వరకు వసూళ్లు చేస్తున్నారని సమాచారం. ఈ కమిషన్‌లో దళారులకు, బ్యాంకు అధికారులకు పాలు ఉందని ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. అందుకే దళారుల రూపానా వచ్చిన అప్లికేషన్స్‌నే బ్యాంకు అధికారులు అప్రూవల్ చేస్తున్నారు. ఈ వ్యవహారం దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వపరమైన,బ్యాంకులు, ప్రైవేటు బ్యాంకు లలో కొనసాగుతుందని తెలుస్తోంది. రైతులు బయటికి చెప్పలేక.. అటు బ్యాంకు అధికారులను ప్రశ్నించలేక.. వచ్చిందే చాలు అనుకొని కమిషన్లు అప్పజెప్పి.. లోన్లు పొందుతున్నారు. ఇచ్చిన కమిషన్ లో బ్యాంక్ వారి వాటా ఎంత, దళారుల వాటా ఎంత అనే చర్చ మండల కేంద్రం లో తీవ్రంగా ఉంటుంది. పై అధికారులకు విషయం తెలిసిందా లేక తెలియదా అనేది ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. మరోవైపు.. అన్నదాతలు ఈ కమిషన్ల దోపిడికి లబోదిబో మంటున్నారు. వచ్చే లోన్లో.. ఇలా కమిషన్లు దోపిడి చేయడం అన్యాయమని మండిపడుతున్నారు. వారికొచ్చిన సొమ్ము దళారులు నిర్దాక్షిణ్యంగా కోల్పోవడమంటే.. దారుణం అని చెప్పాలి మరి. ఆ నగదు.. కనీసం ఎరువులకు, కూలీల ఖర్చులకు వెళ్తాయని కానీ.. ఇలా దోపిడి చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. తక్షణమే పై అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. రైతు ప్రభుత్వము అని చెప్పుకొనే వారు మరి రైతులను ఎలా కాపడుతారో అధికారులు స్పందించి చర్యలు చేపడతారా లేదా వేచి చూడాల్సిందే మరి.



## తక్కువగా రుణాలు ఇవ్వడంతోనే..

ప్రభుత్వం రుణాలు ఎంత మాఫీ చేసిందో రైతుకు అంతే రుణం తిరిగి బ్యాంకు అధికారులు మళ్లీ రైతులకు ఇవ్వాలి. కానీ బ్యాంకు అధికారులు అలా ఇవ్వ డం కుదరదని రైతులకు తక్కువగా రుణాలు ఇస్తున్నారు.దీంతో రైతులు దళారులను ఆశ్రయించి వారికి ముడుపులు అప్పజెప్పితే వారు చెప్పినంత రుణాలను బ్యాంకు అధికారులు ఇస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.లోన్లు రెన్యూవల్ చేయిస్తామంటూ అడ్డగోలుగా వసూళ్లు,నష్టపోతున్న అమాయక రైతులు మోసపోతున్నారు. బ్యాంక్ అధికారులకు ఎకరాల వారీగా కమీషన్లు

## దళారీలు బ్యాంకుల్లో పనిచేయించినందుకు

ఒక్కో రైతు నుంచి ఎకరాకు ఇంత అని వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. బ్యాంకు అధికారుల పేర్లు చెప్పి మరీ దర్జాగా వసూళ్లకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. బ్యాంకుల్లో కూడా పైరవీకారులు తెచ్చిన పత్రాల పనులుదళారీలు బ్యాంకుల్లో పనిచేయించినందుకు ఒ క్కో రైతు నుంచి ఎకరాకు ఇంత అని వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. బ్యాంకు అధికారుల పేర్లు చెప్పి మరీ దర్జాగా వసూళ్లకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. బ్యాంకుల్లో కూడా పైరవీకారులు తెచ్చిన పత్రాల పనులు త్వరితగతిన చేస్తున్నారు. దీంతో వారికి అధికారులతో సత్సంబంధాలు ఉన్నాయేమోనన్న భావనతో రైతులు డబ్బులు వచ్చి పనిచేయించుకుంటున్నారు. బ్రోకర్లు రైతులతో ఖాళీ క్రెడిట్, డెబిట్ ఓచర్లపై సంతకాలు తీసుకుంటుండడంతో ఎంత విత్‌అ చేస్తున్నారో, ఎంత జమ చేస్తున్నారో తెలియడం లేదు.





**బ్యాంకు తెరవగానే దళారుల దర్శనం**

దేవరకొండ పట్టణంలో ప్రతిరోజు ఉదయం బ్యాంకు తెరవగానే ఆయా బ్యాంకుల ముందర బ్రోకర్లు రంగప్రవేశం చేస్తున్నారు. గ్రామాల్లో ముందుగానే రైతుల వద్ద పాసుపుస్తకాలు, ఇతర వివరాలు తీసుకొని కట్టకట్టుకొని వస్తున్నారు. నేరుగా బ్యాంకు అధికారులకు ఇవ్వ డంతో వారు పని కానిచ్చేస్తున్నారు. అయితే లైను లో నిలబడి వచ్చే రైతులకు మాత్రం చుక్కెదురవుతోంది. ఫలానా కాగితాలు, వివరాలు లేవంటూ బ్యాంకర్లు వెనక్కి పంపిస్తున్నారు. దీంతో రైతు ఉసూరుమంటూ వెళ్లి మళ్లీ దళారినే కలుస్తున్నారు. ఎంతో కొంత ముట్టజెప్పి పని చేయించుకుంటున్నారు.

**కాలు కదపని బ్యాంకు అధికారులు**

దేవరకొండ పట్టణంలోని ఆయా బ్యాంకుల అధికారులు వాస్తవానికి రైతులకు పంట రుణాలు ఇచ్చే ముందు నేరుగా గ్రామానికి వెళ్లి వ్యవసాయక్షేత్రంలో ఏ పంట వేశాడో తెలుసుకొనిపరిశీలించాలి. కాని క్షేత్రస్థాయిలో ఏ బ్యాంకులో నూ ఈ పరిస్థితి దాదాపుగా లేదు. రైతులకు ఎక్కువ రుణం కావాలంటే చాలు ఫలానా దళారిని సంప్రదిస్తే చాలు.. అనుకున్నంత లోన్ బ్యాంక్ లోనే మంజూరవుతోంది. దీనికిగాను బ్రోకర్ రైతుల నుంచి అడ్డగోలుగా వసూలు చేస్తున్నారు.



## పారిశుధ్య కార్యక్రమంలో పాల్గొన్న చేర్పర్సన్ బరిగెల హేమలత రాజు గౌడ్

తుక్కుగూడ ప్రతినిధి వార్త మిర్రర్ డిసెంబర్ 4 : తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్ర తిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజాపాలన విజయో త్సవాలలో" భాగంగా 4వ రోజు కార్యక్ర మము తేదీ : 04.12.2024 రోజు తుక్కు గూడ పురపాలక సంఘం పరిధిలోని సర్దార్ నగర్ 11వ వార్డు నందు ప్రత్యేక పారిశుద్య కార్యక్రమము నిర్వహించడం జరిగింది. చైర్ పర్సన్ బరిగెల హేమలత రాజు గౌడ్, మున్సిపల్ కమిషనర్ వాణి రెడ్డి ,స్థానిక ము న్సిపల్ కౌన్సిలర్ రెడ్డిగళ్ళ సుమన్,14వ వార్డ్ కౌన్సిలర్ రాజమోని రాజు, మున్సిపల్ మేనేజ ర్ టి.పర్వతాలు, వార్డు ఆఫీసర్స్



## మదీనాగూడలోని శ్రీ చైతన్య కాలేజి గుర్తింపు రద్దు చేయాలి: లింగంగౌడ్

మిర్యాలగూడ, డిసెంబర్ 4:-( వార్త మిర్రర్) హైదరాబాద్ మదీనాగూడ లోని శ్రీ చైతన్య కాలేజీలో పనిచేసే వైస్ ప్రిన్సిపల్ విద్యార్థినులకు అసభ్యకర మెసేజ్ లను స్నాప్ చాట్ లో పంపిస్తూ మానసికంగా వేధిస్తు శునాకనందం పొందుతున్న అతనిని అరెస్ట్ చేసి,కళాశాల గుర్తింపు రద్దు చేయాలని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కళాశాల ముందు నిరసన వ్యక్తం చేస్తూ ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ ఇప్పటికే కార్పొరేట్ కాలేజీల ఒత్తిడికి తట్టుకోలేక అనేకమంది మానసిక వేదనతో ఆత్మహత్యలు చేసుకుంటుంటే ఆ సంఘటనలు మరవక ముందే మదీనాగూడ భారతి భవన్ శ్రీ చైతన్య కాలేజీలో అమ్మాయిలను వేధించిన సంఘటన జరగడం దురదృష్టకరం. విద్యాబుధ్ధులు నేర్పిస్తూ కంటికి రెప్పలా కాపాడుతూ గొప్ప ప్రయోజకులను చేయాల్సిన అధ్యాపకులే సభ్య సమాజం తలదించుకునేలా ప్రవర్తిస్తూ అసభ్యకరమైన మెసేజ్ లను స్నాప్ షాట్ లో పంపడం చాలా దుర్మార్గమైన సంఘటనని అన్నారు. వేంటనే అతనిని అరెస్టు చేసి కళాశాల గుర్తింపు రద్దు చేయాలని లింగంగౌడ్ దిమాండ్ చేశారు. తెలంగాణ యువజన విద్యార్థి పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు బూర శ్రీనివాస్ గౌడ్, గోదా రవికుమార్, బండి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా బచ్చనగొని కిరణ్ కుమార్ యాదవ్ 2 వ సారి ఎన్నిక



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : మునుగోడు నియోజ కవర్గం శా న న న భ్ు్య లం. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆశీస్సులతో మును గోడు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా రెండవసారి ఎన్నికైన. బచ్చనగోని కిరణ్ కుమార్ యాదవ్, ఈ సందర్భంగా కిరణ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి, రాబోయే స్థానిక ఎన్నికలలో గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామని, తెలిపారు, మునుగోడు నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బచ్చలగోని కిరణ్ కుమార్ యాదవ్

## మోత్కూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల్లో 291 ఓట్ల మెజార్టీతో గెలుపొందిన పైళ్ల సోమిరెడ్డి అనుచరుడు



వార్తా మిర్రర్ మోత్కూరు డిసెంబర్4 : ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో యువజన కాంగ్రెస్ ఆన్లైన్ ఎన్నికల్లో పోటీ చేసిలి మోత్కూరు మండల అధ్యక్షులుగా 291 ఓట్ల మెజార్టీ తో గెలుపొందిన ఏరసానిపల్లి సందీప్ తన గెలుపుకు మోత్కూర్ మండల యువజన కాంగ్రెస్ నాయకులు మరియు సహాయ సహకారాలు అందించిన సీనియర్ కాంగ్రెస్ నాయకులకు తన కొరకై నెల రోజులపాటు ఆన్లైన్ ఓటింగ్ లో మండలంలోని అన్ని గ్రామాలు తిరుగుతూ యువజన కాంగ్రెస్ ఓటింగ్ చేసిన తన టీం సభ్యులకు మరియు రోడ్లు భవనాలు సినిమా ఆటోగ్రాఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ కి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతమ్ కి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అండెం సంజీవ రెడ్డి కి జిల్లా కాంగ్రెస్ నాయకులు పైళ్ల సోమిరెడ్డి కి మోత్కూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ కి, అంతటి నరసయ్య, తండా సత్తయ్య, సుదగాని పాండు, కెమిడి సైదులు,భూషిపాక నరసింహ, కస్తూరి వీరస్వామి, లెంకల వేణు,అంతటి వెంకటయ్య, చేతరాసి వీరస్వామి, మొగుళ్ల వెంకట్ రెడ్డి, మలిపేద్ధి శ్రీకాంత్ రెడ్డి, జిట్టా అంజయ్య, బీసు శ్రీకాంత్, వంగూరి శ్రీకాంత్,గడ్డం లక్ష్మయ్య, తీగల వినోద్, గడ్డం సోమనర్సయ్య, తోగారు రాజు, సురారం నవీన్,పామునుగుండ్ల రవి, అంబటి సోమయ్య,రచ్చ శివ,దుబ్బాక అశోక్,అన్నెపు బుగ్గారెడ్డి ముక్కెర్ల మహేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు

# ఈ నెల 7న యాదాద్రి థర్మల్ పవర్‌స్టేషన్లో విద్యుదుత్పత్తి ప్రారంభ కార్యక్రమం

## సిఎం రేవంత్ రెడ్డి పర్యటన ఏర్పాట్లను సమీక్షించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్







మిర్యాలగూడ, డిసెంబర్ 4:-( వార్త మిర్రర్ ప్రతినిధి) నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెంలోని యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లో రెండు యూనిట్‌లో విద్యుదుత్పత్తిని ఈ నెల 7న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ తెలిపారు. సీఎం పర్యటన నేపథ్యంలో పవర్ ప్లాంట్లో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ తో కలిసి బుధవారం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 మే నాటికి యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ను పూర్తి చేసి 4వేల మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి చేసి గ్రిడ్డు కు అను సంధానం చేస్తారని చెప్పారు. యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లోని పవర్ స్టేషన్ యూనిట్ 2లో అవుతున్న విద్యుత్ ఉత్పత్తిని జాతికి అంకితం చేసే కార్యక్రమం సీఎం చేతుల మీదుగా జర గనుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్తు డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని పవర్ స్టేషన్ ను పూర్తి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ చొరవతోనే వైటీపిఎస్ నిర్మాణ పనులు వేగంగా జరిగాయన్నారు. ప్రభుత్వం నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నదని, భవిష్యత్తులో విద్యుత్ కోతలు లేని రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు, స్థానిక అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



## హైదరాబాదులోని వార్షిక థాంక్స్ గివింగ్ టౌన్ హాల్ సంబరాలను జరుపుకున్న సింక్రోనీ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 4.... సింక్రోని లోని వినియోగదారు ఆర్థిక సేవల సంస్థ, యు ఎస్ లోని ప్రైవేట్ లేబుల్ క్రెడిట్ కార్డ్‌ల అతిపెద్ద ప్రొవైడర్ అయిన తన వార్షిక థాంక్స్ గివింగ్ టౌన్ హాల్‌ను నోవోటెల్ హెచ్ఐసీసీ హైదరాబాద్‌లో విజయవంతంగా నిర్వహించింది. టౌన్ హాల్ ప్రభావవంతమైన నాయకత్వ సందేశాలు, సుప్రసిద్ధ ప్రముఖ గాయని శిల్పారావ్ ప్రదర్శన, డీజే దమన్ సర్దార్‌తో కూడిన ఎనర్జిటిక్ సెట్, సింక్రోనీ యొక్క అంతర్గత ప్రతిభతో ఆకర్షణీయమైన సంగీతం మరియు నృత్య ప్రదర్శనతో సహా అనేక రకాల ఉత్తేజకరమైన కార్యకలాపాలను నిర్వహించింది.సింక్రోనీ యొక్క సెంట్రల్ రీజినల్ ఎంగేజ్‌మెంట్ హబ్ లీడర్, రాజ్ కోలా మాట్లాడుతూ, " సింక్రోనీ లో, మా బలం మన వ్యక్తులు మరియు మేము సృష్టించే కనెక్షన్‌లలో ఉంది. మా వార్షిక థాంక్స్ గివింగ్ టౌన్ హాల్ అనేది మేము విలువైన సంప్రదాయం మరియు ప్రతి ఉద్యోగి వారి నిరంతర నిబద్ధతకి ధన్యవాదాలు తెలిపే అవకాశం. ఇలాంటి సంఘటనలు కలిసి ఇన్నోవేషన్ మరియు శ్రేష్ఠతను కొనసాగించడానికి మాకు స్ఫూర్తినిస్తాయన్నారు.

## ఎల్ బి నగర్ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా దాసు మనోజ్ కుమార్‌చారీ



హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : ఎల్ బి నగర్ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా హయత్ నగర్ కు చెందిన దాసు మనోజ్ కుమార్ చారీ విజయం సాధించారు. మనోజ్ కుమార్ చారి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా దాదాపు 21 వేల కోట్ల రూపాయలతో దాదాపు 25 లక్షల మంది రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దే అని అన్నారు

## ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం-2005 బోర్డు తప్పనిసరి

### సమాచార హక్కు చట్టం రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొర్ర కిషన్‌నాయక్



దేవరకొండ డిసెంబర్ 04 వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం సూచిక బోర్డులను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సమాచార హక్కు చట్టం రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం 2005 సూచిక బోర్డులను సెక్షన్ (2 హెచ్) ప్రకారం అధికార యంత్రాంగం ఏర్పాటు చేయాలని ఆ సూచిక బోర్డులో పౌర సమాచార అధికారుల పేర్లు లు మార్పులు చేర్పులు ఎప్పటికప్పుడు నమోదు చేయాల్సిందిగా వారన్నారు. రాష్ట్రంలో సమాచార హక్కు చట్టం-2005 సెక్షన్ 4(1) బి ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో 17 అంశాలతో కూడిన స్వచ్ఛంద సమాచారం వెల్లడించేలా చేయాలని వారు తెలియజేశారు. ప్రతి జిల్లాలో సమాచార హక్కు చట్టం-2005 ఆర్టీఐ జిల్లా కో-ఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు చేయాలని ఈ కమిటీలు ఇద్దరు ఆర్టిఐ కార్యకర్తలు సభ్యులుగా నియమించాలని వారన్నారు. గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు గల అన్ని ప్రభుత్వ శాఖల అధికారులకు సమాచార హక్కు చట్టం-2005 పై ప్రతి మూడు నెలలకు ఒకసారి శిక్షణా తరగతులు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. అధికారులకు ప్రజలకు సలహాలు సూచనలు కొరకు సమాచార హక్కు చట్టం రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ వారి ఫోన్ నెంబర్ 98851 22 005 కు సంప్రదించాల్సిందిగా ఆయన కోరారు.

# గన్ ఫౌండ్రి జూబ్లీ బిల్డింగ్ ఆవరణలో విజయ తెలంగాణ డైరీ పార్లర్ ప్రారంభం

సికింద్రాబాద్,వార్త మిర్రర్ డిసెంబర్ 4 ..... విజయ తెలంగాణ డైరీ పార్లర్ ను గన్ ఫౌండ్రీ లోని జూబ్లీ బిల్డింగ్ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన పార్లర్ ను తెలంగాణ విజయ డైరీ చైర్మన్ గుత్త అమిత్ రెడ్డి,సంస్థ ఎండికే చంద్రశేఖర్ రెడ్డి తో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య లి.(విజయ తెలంగాణ డెయిరీ ) రాష్ట్రం లో పాల ఉత్పత్తుల అమ్మకాలు పెంచడానికి నూతనంగా పార్లర్ లను ఏర్పాటు చేస్తుందన్నారు. దీని ద్వారా నాణ్యమైన విజయ తెలంగాణ పాలు మరియు పాల ఉత్పత్తులు ప్రజలకు మరింత చేరువావుతాయని పేర్కొన్నారు. అంతేకాకుండా నిరుద్యోగులకు ఉపాధి కలుగుతుంది. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మనాల మోహన్ రెడ్డి సౌజన్యంతో, వారి అబిడ్స్ రోడ్, బషీర్ బాగ్ కార్యాలయం ప్రాంగణంలో కోపరేటివ్ యూనియన్ ఆఫీస్, దగ్గర నూతనంగా విజయ తెలంగాణ డెయిరీ పార్లర్ ను విజయ డెయిరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి,, మేనేజింగ్ డైరెక్టర్ ఐఏఎస్ కె.చంద్రశేఖర్ రెడ్డి, కోపరేటివ్ యూనియన్ మేనేజింగ్ డైరెక్టర్ కె.వి. అన్నపూర్ణ ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో విజయ డెయిరీ అధికారులు, కోపరేటివ్ యూనియన్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్, ఎండి మాట్లాడుతూ రాష్ట్రంలో మరిన్ని పార్లర్ లను ఏర్పాటు చేయడానికి పేపర్ నోటిఫికేషన్ ఇవ్వడంజరిగిందని చెప్పారు. రానున్న రోజుల్లో హైదరాబాదు లో నూతనంగా 50 పార్లర్ లను ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నామని వెల్లడించారు.






## ఆదర్శ పాఠశాల విద్యార్థినీలకు మెరుగైన వైద్యం అందించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్

పీ. ఏ.పల్లి డిసెంబర్ 04 వార్త మిర్రర్ : పీఏ పల్లిదుగ్యాల ఆదర్శ పాఠశాలలో విద్యార్థినిలకు ఫుడ్ పాయిజన్ కావడంతో ఆదర్శ పాఠశాల విద్యార్థులతో రోడ్డెక్కి ధర్నా నిర్వహించిన ఎస్ఎఫ్ఐ నాయకత్వం ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు జల్లెల ఇద్ది రాములు మాట్లాడుతూ.. పీఏ పల్లి మండలం దుగ్యాల గ్రామం ఆదర్శ పాఠశాలలో విద్యార్థినిలకు ఫుడ్ పాయిజన్ అయి ఏడుగురు విద్యార్థులకు అస్వస్థకు లోనయ్యారని దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా ఆ విషయం పట్ల ఈరోజు మధ్యాహ్న భోజనం పరిశీలించడం జరిగింది ఇన్ని దారుణాలు జరుగుతున్న కూడా అదే భోజనం పెట్టగానే మళ్లీ వాంతులు వచ్చి అక్కడున్న ఎమ్మార్వో ఆర్డీవో అధికారుల ముందల్నే కళ్ళు తిరిగి పడిపోతున్న కూడా నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు ఇకనైనా నిద్రమత్తు వదిలి ఈ దారుణాలపై మేల్కొనాలని అన్నారు. రాష్ట్రంలో 52 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ కు గురిఅయి మరణించరని అన్నారు రాష్ట్ర పాలన గాలికొదిలేసి నిర్లక్ష్యంతో విద్యార్థులను పొట్టన పెట్టుకుందని విద్యార్థులు చనిపోతున్నా ఒక్క సమీక్ష కూడా నిర్వహించని ప్రభుత్వానికి ఉసురు తప్పదు అని అన్నారు.అదేవిదంగా విద్యార్థులకు పెరిగిన వైద్యం అందించాలని ఫుడ్ పాయిజన్ ఘటనపై తక్షణమే విద్యాశాఖ అధికారులు స్పందించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని భవిష్యత్తులో ఇలాంటి గల ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేయడం జరుగుతుంది.రాష్ట్రంలో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయి విద్యార్థులు చనిపోతుంటే ప్రజా పాలనా పేరు తో విజయోత్సవాలు ఏమిటని ప్రశ్నించారు. విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని ఫుడ్ పాయిజన్ ఘటనపై తక్షణమే విద్యాశాఖ అధికారులు స్పందించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని భవిష్యత్తులో ఇలాంటి గల ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో దున్న రవి, పొట్ల రాకేష్,భూషరాజు మహేష్, కోటేష్, మహేందర్, సురేందర్, సుకుమార్, ఆంజనేయులు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గ్యారంటీల గారడితో తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## 6 అబద్ధాలు.. 66 మోసాలు

## అన్నదాత అరిగోసలు.. మోసపోయిన మహిళలు... ఉద్యోగుల గోసలు..

## కాంగ్రెస్ సంవత్సర పాలనలో జగిత్యాల్ అభివృద్ధి ఏది?

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా. బోగ శ్రావణి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 4 : కాంగ్రెస్ ప్రభుత్వం నియంతృత్వ అప్రజాస్వామిక మోసపూరిత పాలనలో గోస పడుతున్న బాధితులకు భరోసానిచ్చేందుకు భారతీయ జనతా పార్టీ భరోసా కల్పించేందుకు బిజెపి రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు జగిత్యాల్ నియోజకవర్గంలో ప్రజావ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూ ఆరు గ్యారంటీల అమలుపై చార్జిషీట్ విడుదల చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ డా. బోగ శ్రావణి ఈ సందర్భంగా డాక్టర్ బోగ శ్రావణి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి అనే నినాదంతో ప్రజలను నమ్మించి ఓట్లు దండుకొని అది కారంలోకి వచ్చి ఏడాది పాలనను పూర్తి చేసుకుంది కానీ నమ్మి ఓటు వేసిన ప్రజల జీవితాల్లో మార్పు మాత్రం రాలేదు, కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలు గ్యారెంటీల గారడితో తెలంగాణ ప్రజలను అనేక రకాలుగా దగా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు విజయోత్సవాల పేరిట మరిన్ని అబద్ధాల ప్రచారానికి తెరలేపుతోంది. డిసెంబర్ 7న కాంగ్రెస్ ఏడాది పాలన పూర్తవుతున్న సందర్భంగా కాంగ్రెస్ సర్కారు వైఫల్యాలపై భారతీయ జనతా పార్టీ తెలంగాణ ప్రజల తరఫున విడుదల చేస్తున్న చార్జ్‌షీట్. జగిత్యాల్ నియోజకవర్గం లో ప్రధాన సమస్య అయిన యావర్ రోడ్ మరియు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సమస్యలు ఇప్పటివరకు ముందుకు సాగని పరిస్థితి. జగిత్యాల్ నియోజకవర్గంలో ఒకరు 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. మరొకరు జగిత్యాల అభివృద్ధి కోసమని కాంగ్రెస్ పార్టీలో దొంగ చాటున చేరారు కానీ అభివృద్ధి మాత్రం కాలేదు. రైతులందరికీ రూ.2 లక్షల పంట రుణమాఫీ ఏకకాలంలో చేస్తామన్నారు, కానీ అది కొంతమంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేశారు. ప్రతి ఏటా రైతు భరోసా కింద రైతులు కౌలురైతులకు ఎకరానికి ఇస్తామన్న రూ.15,000 ఇప్పటివరకు ఇవ్వకుండా మోసం చేసింది. యువ వికాసం కింద విద్యార్థులకు ఇస్తామన్న రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు అనే అమలుకు నోచుకోలేదు. అదేవిధంగా నిరుద్యోగులకు నెలకు రూ. 4 వేలు చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామని ఇప్పటివరకు ఇవ్వలేదు, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతి నెల రూ. 2500 చొప్పున ఆర్థిక సాయం అందని ద్రాక్ష గానే మిగిలింది. మహిళలకు ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణం అమలు చేశామని ప్రగల్భాలు పలుకుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం బస్సులను తప్పించడంతో రద్దీ పెరిగి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరం కావస్తున్న ఇంతవరకు ఏ ఒక్కరికి కొత్త పెన్షన్ మంజూరు కాలేదు, ప్రతి ఆటో డ్రైవర్ కు సంవత్సరానికి రూ.12000 ఆర్థిక సాయం అందిస్తామని ఇచ్చిన మాటను ఇప్పటివరకు నిలబెట్టుకోలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు గడిచినా కూడా బీసీ డిక్లరేషన్ కానీ సబ్ ప్లాన్ కానీ అమలు చేయలేదు, అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన ఏ ఒక్క అర్హుడికి కూడా రేషన్ కార్డు అందరి పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళల భద్రత ప్రమాదంలో పడింది. మహిళలపై వేధింపుల కేసులు రోజురోజుకు పెరుగు తున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థత పాలనతో తెలంగాణ రాష్ట్రం మరింత అప్పుల ఊగులోకి కూరుకుపోతుంది. ఈ కార్యక్రమంలో జగిత్యాల్ పట్టణ అధ్యక్షులు రంగు గోపాల్, మండల అధ్యక్షులు నలువాల తిరుపతి, అడెపు నర్సయ్య, రామ్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శిలు ఆముదరాజు, సిరికొండ రాజన్న, జిల్లా కోశాధికారి సుంకేట దశరథ్ రెడ్డి, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సాంబారి కళావతి, జిల్లా అధికార ప్రతినిధి భూమి రమణ, మాజీ ఎంపీటీసీ ఆకుల మహేష్, పూజారి శ్రీనివాస్, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు దూరిశెట్టి మమత, టౌన్ ఇంచార్జ మ్యాదరి అశోక్, పవన్ సింగ్, గాదస్ రాజేందర్,సింగం పద్మ, దీటి వెంకటేష్, చెరుకు గంగారెడ్డి, మహేష్ యాదవ్, కందుకూరి లక్ష్మణ్, చిట్యాల రాము, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# సీసీ రోడ్డు నిర్మాణ పనులను శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బాలునాయక్

పీ. ఏ.పల్లి డిసెంబర్ 04 వార్త మిర్రర్: తెలంగాణ ప్రజా పాలన సంబరాలలో భాగంగా బుధవారం నాడు పిఏ పల్లి మండల పరిధిలోని అంగడిపేట, తిరుమలగిరి, మేడారం, చింతల్ తండా గ్రామాలలో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనుల శంఖుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై,సీసీ రోడ్డు నిర్మాణ పనులను శంకుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.అనంతరం ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక సదుపాయాల కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలను ప్రభుత్వం అమలు చేసి చేస్తున్నామని వారన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తొలి 48 గంటలలోనే ఆరు గ్యారంటీలలో రెండు గ్యారంటీలైన మహాలక్ష్మి పథకం కింద రాష్ట్రంలో మహిళలుకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం జరిగింది అన్నారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా అందించే వైద్య సేవల పరిమితిని 5 లక్షల నుంచి 10 లక్షల రూపాయలకు ప్రభుత్వం పెంచి ఈ పథకం కింద అందించే చికిత్సల సంఖ్యను మొత్తం 1835 కి పెంచింది అని అన్నారు.పేద, బడుగువర్గాల సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది అన్నారు.అభయహస్తం హామీల అమలు కోసం "ప్రజాపాలన" కార్యక్రమం చేపట్టడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మండల పార్టీ అధ్యక్షులు ఎల్లయ్య యాదవ్,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి, మాజీ ఎంపీపీ ప్రతాప్ రెడ్డి,



బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోద్య నాయక్, సీనియర్ నాయకులు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సతీష్, మాజీ పీ ఏ సీఎస్ వైస్ చైర్మన్ నీలం శ్రీనివాస్ యాదవ్,తెర సత్యనారాయణ రెడ్డి, డాక్టర్ వెంకట్ రెడ్డి,యువజన కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,మాజి ఎంపీటీసీ నారాయణ నాయక్,మాజి సర్పంచులు వంగాల వెంకట్ రెడ్డి, తోటకురి పరమేశ్ యాదవ్,మండల యువజన కాంగ్రెస్ నాయకులు రమేష్ నాయక్,అంజయ్య, రమావత్ దశ్రు నాయక్,లాలు నాయక్,పాండు,కుషలయ్య, అక్బర్,కోటి, పోలేపల్లి శేఖర్ రెడ్డి, జహంగీర్,శ్రీను, వెంకటయ్య,పంచాయతీ రాజ్ ఏఈ జీవన్ సింగ్, ఏఈ చంద్రశేఖర్, ఎంపీడీఓ చంద్రమౌళి, ఏపీఓశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## పలు కాలనీలలో సిసి రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించిన మేయర్ పారిజాత

వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. ధనుంజయ్ నేత) డిసెంబర్ 3 : మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ 13వ డివిజన్ సుల్తాన్ పూర్ టౌన్ షిప్ కాలనిలో 14 వ డివిజన్ ఎఎంఆర్ టౌన్ షిప్ కాలనిలో సిసి రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ఈ కార్యక్రమంలో డీఈఈ లు జ్యోతి రెడ్డి, నర్సింహ రాజు, ఏఈ వినీల్ గౌడ్, కార్పొరేటర్ నేనావత్ బాలునాయక్, నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బొర్ర జగన్ రెడ్డి, జెనిగే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


# ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆదర్శ పాఠశాలలో ధర్నా

### విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

పీ. ఏ.పల్లి డిసెంబర్ 04 వార్త మిర్రర్ : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పీఏ పల్లి శాఖ ఆధ్వర్యంలో ఆదర్శ పాఠశాలలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ ఉమ్మడి నల్లగొండ జిల్లా హాస్టల్స్ కన్వీనర్ యలమల గోపీచంద్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులు విద్యార్థుల పరిస్థితి దయనీయంగా మారిందని ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ కూడా విద్యార్థుల బతుకులు మారడం లేదని అన్నారు. మంగళవారం నాడు ఆదర్శ పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురైన సంఘటన చాలా బాధాకరమని కేవలం నల్ల గొండ జిల్లాలోనే కాకుండా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు నాణ్యతలేని ఆహారం తింటూ ఫుడ్ పాయిజన్ లకు గురై హాస్పిటల్ బారిన పడుతున్నారని ఈ ఫుడ్ పాయిజన్ కారణంగా అనేకమంది విద్యార్థులు మరణించినప్పటికీ కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వ్యవహరిస్తుందని అన్నారు. విద్యార్థుల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ప్రశ్నించారు.స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి హాస్టల్స్ సందర్శించాలని అధికారులు సూచించినప్పటికీ కూడా అధికారులు ఇంత ఇంత నిర్లక్ష్యమని వహిస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి సంఘటనలపై వెంటనే రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి దీనికి కారణమైన వారి పైన



కఠినమైన చర్యలు తీసుకోవాలని , అదేవిధంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం మరియు మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీఏ పల్లి మండల కన్వీనర్ దమ్ముజు, మల్లేపల్లి నగర కార్యదర్శి చేపూరి కార్తీక్, కార్యకర్తలు అమితేష్ శివ మనీ రాహుల్ శ్రీను మదన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## జగిత్యాల జిల్లా వ్యాప్తంగా స్వల్ప భూ ప్రకంపనలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 4 : జగిత్యాల జిల్లా వ్యాప్తంగా బుధవారం ఉదయం స్వల్ప భూప్రకంపనలు వచ్చాయి. జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లోని కిష్టంపేట, అల్లీపూర్, సింగరావుపేట, అయోధ్య, కుమ్మరిపెల్లి, వీరపూర్ మిగతా అన్ని గ్రామాలలో ఉదయం 7:30 గంటలకు మూడు నాలుగు సెకన్ల పాటు భూమి స్వల్పంగా కంపించింది. దీంతో జనాలు హడలెత్తిపోయారు. ఇంట్లోని వంట సామాగ్రి భూ ప్రకంపనలకు కొన్నిచోట్ల కిందపడ్డాయని పలువురు పేర్కొన్నారు. భూ ప్రకంపనలు రావడంతో చాలామంది హడలెత్తి కొంతమంది ఇండ్ల నుంచి భయంతో బయటకు వచ్చారు.

## కామత్ హోటల్లో ఆహార భద్రతాధికారుల విస్తృత తనిఖీలు



విశాఖ పట్నం వార్త మిర్రర్ : ఇటీవల నగరానికి చెందిన ఒక జర్నలిస్టు లాసన్స్ బే కాలని కామత్ హోటల్లో తీసుకున్న కౌజు పిట్ట ఫ్రై నాణ్యత లేదని ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విశాఖ జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జీవిజి నందాజి ఆధ్వర్యంలో ఫుడ్ సేఫ్టీ అధికారి జీవి అప్పారావు బుధవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. అనంతరం వారు కొన్ని ఆహార పదార్థాల నమూనాలను సేకరించి వాటి నాణ్యతను పరీక్షించేందుకు ప్రయోగశాలకు పంపించారు. అనంతరం అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ నందాజి మాట్లాడుతూ కామత్ హోటల్లో కొన్న ఆహారం నాణ్యత బాగులేదని కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ కి ఫిర్యాదు వెళ్ళినందున తాము తనిఖీకి వచ్చామని, తాము సేకరించిన ఆహార నమూనాల్లో ఏమైనా క ల్తీ కానీ లేదా నాణ్యతా లోపం కానీ ఉంటే తదనుగుణంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇదిలా ఉండగా కామత్ హోటల్ అధినేత రమణ బాబు మాట్లాడుతూ తమ కామత్ హోటల్లో వినియోగ దారులకు అందించే ఆహార పదార్థాల నాణ్యత విషయంలోనూ, స్వచ్ఛత విషయంలోనూ ఎటువంటి రాజీ పడబోమన్నారు. తమ వ్యాపారం వినియోగదారుల నమ్మకం మీద ఆధారపడి ఉందని దీన్ని తాము సదా గుర్తుంచుకుని నాణ్యత, పరిశుభ్రతలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామన్నారు.

# ఒక కోటి యాబై లక్షల చెక్, వీధి వ్యాపారులకు 25 లక్షల యాబై వేల చెక్‌ని అందజేసిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

### మహిళలు ఆది పరాశక్తి అని, మహిళలు అనుకుంటే సాధ్యం కాదు



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 04 : ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా మహిళా సంఘం సభ్యులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు బుధవారం రోజున పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన మహిళా సంఘాల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పాల్గొనడం జరిగింది.తరంతరం మాట్లాడుతూ మహిళా సంఘ సభ్యులకు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ఒక కోటి యాబై లక్షల చెక్,వీధి వ్యాపారులకు 25 లక్షల యాబై వేల,రూ చెక్ ని అందచేయటం జరిగింది.మహిళలు ఆది పరాశక్తి అని, మహిళలు అనుకుంటే ఏదయినా సాధ్యం అని, ఒక మహిళ వలన ఆ కుంటుంబం మొత్తం బాగుంటుంది అని,ప్రభుత్వం మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి,వారు ఆర్థికంగా అభివృద్ధి చెందటంలో తొడ్పడుతుంది అని తెలియ చేసారు.ప్రతి మహిళ కోటీశ్వరులు కావాలి అదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం. తెలంగాణలో ప్రతి ఆడపడుచు కోటీశ్వరురాలు కావాలన్న లక్ష్యంతో తమ ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేస్తోందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు.కుటుంబంలో మహిళ బలంగా ఉంటే ఆ కుటుంబం మొత్తం బాగుంటుందని, మహిళలకు నెలకు 2500 ఇచ్చే హామీకి తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసం వల్ల కొంత ఆలస్యం అవుతుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని, వారికి ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని ఆయన తెలిపారు.పారిశుద్ధ కార్మికులకు ఏర్పాటు చేసిన ఆరోగ్య శిభిరం గౌరవ ఎమ్మెల్యే గారి చేతుల ముందు ప్రారంభించారు. మునుగోడు నియోజకవర్గం బెల్ట్ షాపులో పూర్తిగా మూసివేయాలని నిర్ణయం తీసుకున్న ఏకైక ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మద్యం ఎక్కడపడితే అక్కడ అమ్మడం





వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఈ నిర్ణయం తీసుకోవడం వల్ల చాలావరకు బెల్ట్ షాపులు మూసి వేయడం జరిగింది. ఎవరైనా అమ్మినచో డైరెక్టర్ చౌటుప్పల్ స్థానిక సిఐ కి ఫోన్ నెంబర్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని సభలో తెలిపారు.ఈ కార్యక్రమంలో కమీషనర్ కోమటిరెడ్డి నరసింహ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ కొరగోని లింగస్వామి, బండమీది మల్లేష్ , ఎండి బాబా షరీఫ్, కామిశెట్టి శైలజ, ఉబ్బు వరమ్మ , కాంగ్రెస్ పార్టీ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ నాయకులు పబ్బు రాజు, ఉబ్బు వెంకటయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రాసేనా రెడ్డి, మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహా గౌడ్, పాలక వర్గం సభ్యులు,మేనేజర్ శ్రీధర్ రెడ్డి,మెప్మా టీఎంసీ బి.కవిత, ఆర్పీలు,సంఘ సభ్యులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు,వీధి వ్యాపారులు పాల్గొన్నారు..



## గురుకులాలు ,సాంఘిక సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు ఆహార, పారిశుద్ధ్యంలో నిర్లక్ష్యం వస్తే చర్యలు తప్పవు

మిర్యాలగూడ, డిసెంబర్ 4:- (వార్త మిర్రర్ ప్రతినిధి) పౌష్టికాహారం అందించకున్నా , పరిశుభ్రంగా లేకున్నా క్షమించేది లేదని వెంటనే చర్యలు తీసుకోవాలని మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ తో కలిసి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్ని విభాగాల అధికారులు, గురుకులాల ప్రిన్సిపాల్స్, హాస్టల్ వార్డెన్స్ తో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ గురుకులాలు, కస్తుర్బగాంధీ బాలికల విద్యాలయాల్లో, ప్రభుత్వ ఎస్సి? ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టల్స్ పై ప్రత్యేక పరిశీలన చేయాలని దానికోసం ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు సరైన పౌష్టికాహారం అందించకపోయిన, పరిసరాలు శుభ్రంగా లేకపోయిన నిర్వాహకులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులకు మెరుగైన విద్యనందించేందుకు పాఠ్యపుస్తకాల విషయంలో శ్రద్ధ చూపాలని కోరారు. సమావేశంలో సబ్ కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ శర్మ, తహసీల్దార్లు ఎన్.హరిబాబు, సురేష్, జవహర్, ఎంపీడీఓలు శారద, రమేష్, కరుణాకర్, మైనార్టీ గురుకులాల రీజినల్ కో ఆర్డినేటర్ పాండుగౌడ్, సంధ్య, ఎస్సిడబ్ల్యూఓ వెంకటకృష్ణ, ఎంఈఓలు ఎల్.బాలు, బాలాజీనాయక్, ఎంపీఓలు, 40 గురుకులాల, హాస్టల్స్ ప్రిన్సిపాల్స్, వార్డెన్లు, మదరసా బాధ్యులు పాల్గొన్నారు.

# శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో 15వ రోజు మహా అన్న ప్రసాద వితరణలో ఎమ్మెల్యే బత్తుల

మిర్యాలగూడ, డిసెంబర్ 4:-( వార్త మిర్రర్) : మిర్యాలగూడ పట్టణంలోని అశోక్ నగర్ అయ్యప్ప స్వామి దేవాలయంలో 15 వ రోజు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ను బుధవారం అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి నైవేద్యం సమర్పించారు. సుమారు 2,000 మంది అయ్యప్ప స్వాములు, శివస్వాములు ఆంజనేయ స్వాములు అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ పాల్గొన్నారు. మహా అన్న ప్రసాద కార్యక్రమంలో రైస్ మిల్లర్ల రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, మిర్యాలగూడ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, ప్రముఖ మిల్లర్లు బండారు కుశలయ్య గుడిపాటి నవీన్, గంట సంతోష్ రెడ్డి, నేతాజీ కూరగాయల మార్కెట్ వారి సహకారంతో నిర్వహించబడుతుంది. కార్యక్రమంలో కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ ముక్కపాటి వెంకటేశ్వరరావు, 25 వ వార్డ్ కాంగ్రెస్ ఇంచార్జ్ గోదల జానకిరామ్రెడ్డి, సుబ్బారెడ్డి, గుండా నాగరాజు, మారుతి వెంకట్ రెడ్డి, లవప్రసాద్, నగేష్, మిత్ర, నరసింహారావు, హరీష్, నవీన్,మోహన్ రెడ్డి, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు

- అక్రిడియేషన్ కలిగి ఉన్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కోసం అనువైన స్థలాన్ని గుర్తించాలి
- మున్సిపల్ కమిషనర్ కు సూచించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి
- చౌటుప్పల్ లో ప్రెస్ క్లబ్ కు స్థలం, జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి జర్నలిస్టులు వినతి



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 04 : అక్రిడియేషన్ కలిగి ఉన్న జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు అనువైన స్థలాన్ని గుర్తించాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి కి సూచించారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ, మండలంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ది చౌటుప్పల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దోనూరు రాంరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక వర్కింగ్ జర్నలిస్టులందరు కలిసి బుధవారం చౌటుప్పల్ కు వచ్చిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో రెండవ డివిజన్ కేంద్రమైన చౌటుప్పల్ పట్టణంలో వర్కింగ్ జర్నలిస్టుల సౌకర్యార్థం ప్రెస్ క్లబ్ ఏర్పాటు కోసం 5 గుంటల ప్రభుత్వ స్థలమును కేటాయించాలని, వర్కింగ్ జర్నలిస్టులకు ఒక్కొక్కరికి 250 గజాల ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, అన్ని రహదారులలో ఏర్పాటు చేసిన టోల్ ప్లాజాల వద్ద జర్నలిస్టుల వాహనాలకు టోల్ ఫీజు మినహాయించాలని వారు ఎమ్మెల్యే కు అందజేసిన వినతి పత్రంలో కోరారు. మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రెస్ క్లబ్ స్థలం సమస్యను, ఇండ్ల స్థలాల సమస్యను ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు గతంలో తమరు హామీ ఇచ్చినట్లుగా ఎమ్మెల్యే కు మున్సిపల్ చైర్మన్ రాజు గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని, చౌటుప్పల్ పట్టణంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు కోసం స్థలం, అక్రిడేషన్ కలిగి ఉన్న జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు అనువైన స్థలాన్ని గుర్తించాలని మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి కి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సూచించారు. జర్నలిస్టులందరికీ ఇంటి నిర్మాణం కోసం ఒక్కొక్కరికి సుమారు 200 గజాల స్థలం లేదా ఇండ్లు నిర్మించి ఇచ్చి జర్నలిస్టుల కాలనీని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి హామీ ఇచ్చారు. ది ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దోనూరు రాంరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీలో, మండలంలో వివిధ పత్రికలలో పనిచేస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# జయ్ యూనియన్ ఆధ్వర్యంలో యూట్యూబ్ జర్నలిస్టులకు ప్రభుత్వ గుర్తింపుకు తొలి పునాది

### రాష్ట్ర వ్యాప్తంగా యూట్యూబ్ ద్వారా న్యూస్ ఛానెల్స్ నిర్వహిస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వం ద్వారా సంక్షేమం ఏర్పాటు కై శ్రీకారం

### అధికారికంగా ఆదేశాలు జారీ చేసిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్




విశాఖపట్నం వార్త మిర్రర్ : రాష్ట్ర వ్యాప్తంగా అధికారికంగా, అన్ని నియమ నిబంధనలతో యూట్యూబ్ ద్వారా న్యూస్ ఛానెల్స్ నిర్వహిస్తున్న జర్నలిస్టుల కొరకు ఏర్పడిన రిజిస్టర్డ్ యూనియన్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ యూట్యూబర్స్ జయ్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ద్వారా అర్హులైన అందరికీ సంక్షేమం అందాలని ఆ దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జయ్ యూనియన్ రాష్ట్ర వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి సంజయ్ రెడ్డి, విశాఖ గాజువాక డివిజన్ అధ్యక్షులు శంఖర్, కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి నిరంతరం వార్తలను అందిస్తున్న సోషల్ మీడియా జర్నలిస్టులకు, ప్రభుత్వం స్పందించి అర్హులైన జర్నలిస్టులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అక్రిడేషన్లు, ఆరోగ్య, ప్రమాద భీమా, ఇతరత్రా సౌకర్యాలు కల్పించాలని కోరారు. గత ప్రభుత్వం లో మంత్రులకు వినతి పత్రాలు ఇచ్చిన ఎటువంటి స్పందన లేదని వాపోయారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటుకు సోషల్ మీడియా ద్వారా ఎనలేని ప్రసారాలను చేశామని, ప్రజల వద్దకు వచ్చిన మంత్రులు యూట్యూబ్ జర్నలిస్టులకు ప్రభుత్వ పథకాలు అందెల చూస్తామని హామీలు ఇచ్చారని..కావున ఆ దిశగా అడుగులు వేసి తమకు తోడ్పాటు ఇవ్వమని తెలియజేశారు. వినతి పత్రాన్ని పరిశీలించిన అధ్యక్షులు తక్షణమే ప్రభుత్వానికి అధికారికంగా సమాచారం చెరవేయమని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యూట్యూబ్ జర్నలిస్టుల కొరకు నియమ నిబంధనలు తో ఏర్పాటు చేసిన జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ యూట్యూబర్స్ జయ్ యూనియన్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యూట్యూబ్ నిర్వాహకుల పూర్తి వివరాలు జయ్ యూనియన్ ద్వారా తెలియజేయాలని తద్వారా మీ యూనియన్ కు పూర్తి సమాచారం ప్రభుత్వ అధికారుల ద్వారా వస్తుందని, మహారాష్ట్ర ఇతర రాష్ట్రాలలో ఉన్న జిఓ ను కూడా తెప్పించి ఇస్తే యూట్యూబ్ జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చే సంక్షేమం ఇక్కడ అమలు చెయ్యాటానికి ఇంక సులభతరం అవుతుందని వీలయినంత త్వరలో మీకు న్యాయం చేస్తామని సంబంధిత అధికారులకు నాయకులకు వెంటనే తెలియజేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జై యూనియన్ యూట్యూబ్ జర్నలిస్టులు అందరు పల్లా శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలుపుతూ దుస్సలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జయ్ యూనియన్ రాష్ట్ర వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి సంజయ్ రెడ్డి, విశాఖ జిల్ల గాజువాక అధ్యక్షులు సంఖర్, కార్యదర్శి సుధాకర్, ఈసీ మెంబర్స్ మహేష్, రమేష్ చంద్ర పలువురు యూట్యూబ్ న్యూస్ ఛానెల్ నిర్వాహకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలను అధికారులతో తనిఖీ చేసిన ఎమ్మెల్యే బాలునాయక్

### అధికారులు విధులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు ఎమ్మెల్యే బాలు నాయక్





పీ. ఏ.పల్లి డిసెంబర్ 04 వార్త మిర్రర్ : పీఏ పల్లి మండల పరిధిలోని మోడల్ స్కూల్ విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటనలో దేవరకొండ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులకు పరామర్శించి,వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని వైద్య అధికారులకు సూచించిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్. అనంతరం ఆయన మాట్లాడుతూ పీఏ పల్లి మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు ఎలాంటి ఫుడ్ పాయిజనింగ్‌కు గురికాలేదని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు.విద్యార్థులకు కడుపునొప్పి రావడంతో అస్వస్థతకు గురికాగా నిన్న రాత్రి దేవరకొండ ఏరియా ఆసుపత్రికి తరలించారు అని అన్నారు.వైద్య అధికారులు విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి చికిత్స అందిస్తున్నారని అన్నారు.గత మూడు రోజులుగా సరైన ఆహారం తీసుకోకపోవడంతో విద్యార్థులు డీహైడ్రేషన్‌కు గురయ్యారు అని అన్నారు.గురుకుల హాస్టల్లోన్ని తరగతి గదుల నిర్వహణ, త్రాగునీటి సౌకర్యం, విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యత గురించి సిబ్బందిని అడిగి తెలుసుకొని పాఠశాలలోని,మౌలిక సదుపాయాలు, చెత్త, మరుగుదొడ్ల, నిర్వహణ, సీజనల్ జ్వరాల దృష్ట్యా తీసుకోవలసిన జాగ్రత్తలపై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేసి విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నాణ్యతమైన భోజనం అందించాలని సూచించారు.ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని,విద్యార్థులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకొని, విద్యార్థుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు, విద్యార్థుల సమస్యలపై సంబంధిత అధికారులను ఆదేశించారు.సీజనల్ జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ పరిసర పరిశుభ్రత పాటించాలన్నారు.తెలంగాణ ప్రజా ప్రభుత్వం గురుకులకు అధిక ప్రాధాన్యిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి,మాజి ఎంపీపీ వంగాల ప్రతాప్ రెడ్డి,పిఏ పల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి, రాష్ట్ర నాయకులు పాప నాయక్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్, కిన్నెర హరికృష్ణ, ఘనపురం మాజీ పరమేశ్వర్ యాదవ్, అంగడి పేట మాజీ సర్పంచ్ వంగాల వెంకట్ రెడ్డి,యువ నాయకులు బాబు రామ్ నాయక్, ఆర్డీవో రమణా రెడ్డి, డి ఎం హెచ్ ఓ హాస్పిటల్ సూపరిడెంట్ మంగ్త నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ డైరెక్టర్‌ని సన్మానించిన పాత్రికేయులు



కల్వకుర్తి డిసెంబర్ 4 వార్త మిర్రర్ ప్రతినిధి:- నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండల మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గాన్ని అభినందిస్తూ కల్వకుర్తి నూతన మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ఎన్నికైన మాజీ సర్పంచ్ పాత్లావత్ బిమ్లా నాయక్ ను కల్వకుర్తి పాత్రికేయులు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నవభూమి న్యూస్ రిపోర్టర్ కొంపర్తి రామకృష్ణ,వుదయం రిపోర్టర్ హబీబ్, వార్త మిర్రర్ రిపోర్టర్ వెంకటేష్,ప్రజా సాక్షి రిపోర్టర్ కృష్ణయ్య,మన నేటి తెలంగాణ రిపోర్టర్ రవి, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయాలి: సుధాకర్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 04 : విద్యార్థులు తమలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీస్తే దేశ భవిష్యత్తుకు ఎంతో దోహదపడుతుందని మహాత్మ జ్యోతిబాపూలే ప్రిన్సిపాల్ సుధాకర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రజా విజయవత్సవాల కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం పరిధిలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో ప్రిన్సిపల్ సుధాకర్ పర్యవేక్షణలో విద్యార్థులకు వ్యాసరచన,క్విజ్, చిత్రలేఖనం,ఉపన్యాస లతోపాటు పలు క్రీడా కార్యక్రమాలను నిర్వహించారు. క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ తన చేతుల మీదుగా బహుమతులను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సుధాకర్ మాట్లాడుతూ... పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు చదువుతోపాటు తమలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీస్తూ,అన్ని రంగాలపై అవగాహన పెంచుకుంటూ విజయపథంలో సాగిపోవాలని సూచించారు.అలాగే విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఏటీపీ అనురాగిణి,హేమంత్ కుమార్,రవికుమార్, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వాడపల్లి చెక్ పోస్టుపై ఏసీబీ దాడులు




మిర్యాలగూడ, డిసెంబర్ 4:- నల్లగొండ జిల్లా దామరచర్ల మండలంలోని అంతరాష్ట్ర సరిహద్దులోని తెలంగాణ రాష్ట్ర వాడపల్లి చెక్ పోస్టుపై బుధవారం ఏసీబీ అధికారులు దాడి చేశారు. సుమారు 20 మంది ఏసీబీ అధికారులు చెక్ పోస్టుపై దాడి చేసి రికార్డులను తనిఖీ చేశారు. సుమారు 2గంటలపాటు జరిగిన తనిఖీల్లో లెక్కల్లో చూపని నగదుతోపాటు పలు అక్రమాలు దాడుల్లో బయటపడినట్లు తెలిసింది. రూ.86,600లు నగదను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం అడిగితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఎవరైనా లంచం అడిగినట్లయితే ఎసిబి టోల్ ఫ్రీ నెంబర్ 1064 నెంబరు ఫిర్యాదు చేయాలని, ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని వారు తెలిపారు.



## కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా వావిళ్ళఉమా మనీలా సంజీవ్ యాదవ్ ప్రమాణ స్వీకారం

కల్వకుర్తి డిసెంబర్ 4 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో నూతన పాలక వర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎక్సైజ్ శాఖ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి,హాజరయ్యారు. వీరి సమక్షంలో నూతన మార్కెట్ కమిటీ పాలక వర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. చైర్మన్ గా వావిళ్ళ ఉమా మనీలా,వైస్ చైర్మన్ గా పండిత్ రావుతో పాటు 14 మంది డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశాడు.పదవులు వస్తుంటాయి కానీ ఆ సీటు వల్ల మనకు గౌరవం కాదు మన వల్ల సీటుకు గౌరవం తీసుకొచ్చినప్పుడే మనం విజయం సాధించినట్టు అని తెలియజేశారు.అదే విధంగా మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ భయంగానీ పక్షపాతం గాని లేకుండా బాధ్యతాయుతంగా తమ కర్తవ్యాన్ని నిర్వహిస్తానని తెలియజేశారు. అవినీతి లేకుండా పెద్దల సహకారంతో మార్కెట్ కమిటీని అభివృద్ధి చేసి చూపిస్తా అని వాగ్దానం చేశారు. గత ప్రభుత్వం లా అవినీతికి తావు లేకుండా చేస్తానని, అదే విధంగా పాడి రైతుల పాల బిల్లు సమస్యలను ఏ విధంగానైనా పరిష్కరించాలని ఎమ్మెల్యే గారిని కోరడం జరిగింది. రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయాలని రైతుబంధు ప్రస్తావన ఎమ్మెల్యేకి తెలియజేశారు. రైతు సంక్షేమమే ప్రధాన లక్ష్యమని రైతు క్షేమంగా ఉంటే దేశం బాగుంటుందని రైతు సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మండల పార్టీ అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి, వెల్దండ మండల పార్టీ అధ్యక్షుడు మోతిలాల్, కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి అశోక్ రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, వెల్దండ మాజీ జెడ్పిటిసి వెంకటప్ప, స్వరణ్ సింగ్



## లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా దశరథ్ నాయక్

కల్వకుర్తి కడ్తాల్ డిసెంబర్ 4 వార్త మిర్రర్ ప్రతినిధి:-గిరిజన జాతి కోసం అహర్నిశలు పోరాడుతున్న జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ ను లంబాడి హక్కుల పోరాట సమితి గుర్తించి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించింది.షాద్ నగర్ లోని కేకే కన్వెన్షన్ హాల్లో జరిగిన రాష్ట్రస్థాయి లంబాడి హక్కుల పోరాట సమితి సమావేశంలో రాష్ట్ర మాజీ ఎస్సీ ఎస్టీ కమిషనర్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాంపాల్ నాయక్ చేతుల మీదుగా ఈ బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా రాంపాల్ నాయక్ మాట్లాడుతూ జాతి కోసం నిరంతరం శ్రమిస్తున్న దశరథ్ నాయక్ ను రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.లగచర్లలో గిరిజనులకు అండగా ఉండి పోరాడిన దశరథ్ నాయక్ కు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు వచ్చిందని తెలిపారు.దశరథ్ నాయక్ లాంటి యంగ్ అండ్ డైనమిక్ లీడర్ సంఘంలో పనిచేస్తే రానున్న రోజుల్లో గిరిజన జాతికి చాలా మేలు జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా దశరథ్ నాయక్ మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి తమకు రాష్ట్ర ఉపాధ్యక్ష బాధ్యతలు అప్పగించినందుకు ఎల్ హెచ్ పి ఎస్ సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో తప్పకుండా జాతి మేలుకోరి జాతి ప్రయోజనాలు కాపాడడం కోసం అహర్నిశలు శ్రమిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సేవా సంఘం నాయకులు డైరెక్టర్ సేవ్య నాయక్ మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్ నాయకులు శ్రీను జగన్ శ్రీకాంత్ గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సంబరా ఇల్లేందుకు తొందర.. 6 హామీలు తీర్చు ముందర

## బిజెపి రాష్ట్ర నాయకులు

## ముచ్చర్ల జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో బైకు ర్యాలీ



కల్వకుర్తి ఊర్కొండ డిసెంబర్ 4 వార్త మిర్రర్ ప్రతినిధి:- కాంగ్రెస్ ప్రభుత్వం 6 హామీలు పేరుతో తెలంగాణ ప్రజానీ కాన్ని మోసం చేసిందని... బుధవారం ఊర్కొండ మండల పరిధిలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఊర్కొండ నుంచి జడ్చర్ల వరకు బైక్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు ఎన్నికల్లో మోసపూరిత హామీలను ఇచ్చి మాయ మాటలు చెప్పి అధికారంలో వచ్చినటువంటి కాంగ్రెస్ పార్టీ మరియు తెలంగాణ ముఖ్యమంత్రి ఆరు హామీలను అమలు చేయకుండా ఈ రోజు సంబరాలు చేసుకోవడం జరుగుతుంది. ఇచ్చిన ఆరు హామీల్లో ఉచిత బస్సు అని చెప్పుకుంటూ ఈ రోజు ఆ బస్సులు కూడా తిరగలేని పరిస్థితిలో బస్సుల పరిమితులను తగ్గించి ప్రయాణికులను ఇబ్బంది పెట్టడం జరుగుతుంది. ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం దాటిపోతున్న ఏ హామీలను సక్రమంగా నెరవేర్చకుండా సంబరాలు చేసుకోవడం హాస్యస్పదం సిగ్గుచేటు ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి మా నుండి హెచ్చరిస్తూ తెలంగాణ ప్రజానీకానికి క్షమాపణలు చెప్పి వెంటనే రెండు లక్షల రుణమాఫీ,రైతు బంధు, మహిళలకు రూ"2500, కళ్యాణ లక్ష్మి తులం బంగారం, నిరుద్యోగ భృతి, ఉచిత గ్యాస్ సిలిండర్లు,ప్రతి గ్రామానికి ప్రతి తండాకు బీటీ రోడ్లు వంటి హామీలను వెంటనే నెరవేర్చాలని లేనియెడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రభుత్వానికి బుద్ధి వచ్చేలా తదుపరి కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాము.తెలంగాణ ప్రజల్లో వారి కాంగ్రెస్ ప్రభుత్వం పై వ్యతిరేకత రావడంతో మళ్లీ ప్రజలను మాయ మాటలు చెప్పి సంక్రాంతికి రైతుబంధు వేస్తున్నామని చెప్పి పంచాయతీ ఎన్నికలకు సిద్ధం కావడం జరుగుతుంది కాబట్టి తెలంగాణ ప్రజలు గమనించాలి ఈ యొక్క హామీలన్ని వారికి పబ్బం గడపడానికే కానీ ప్రజలకు మేలు చేయాలని తపన ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదు. కాబట్టి ఇప్పటికైనా మీరందరూ ఆలోచించి వచ్చే పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి గట్టిగా బుద్ధి చెప్పాలని తెలియజేశారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలతో పాటు ఎలక్షన్ ముందు ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి నన్ను గెలిపిస్తే ప్రతి ఊర్లో బెల్టు షాపులు బంద్ చేయిస్తా అని వాగ్దానం చేశారు. అలాగే బెల్ట్ షాపులు నడుస్తున్నాయని సమాచారం ఇస్తే 10,000 బహుమతిగా ఇస్తానని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అలాగే మన ఎమ్మెల్యే ఇచ్చిన 7వ గ్యారంటీ జూట మాటలే అని తెలియజేశారు.



## అయోధ్య నగరంలో

## అద్భుత కళాఖండాలు-బండారు సుధాకర్‌రెడ్డి

### భారతదేశంలోని అతి పురాతన నగరాలలో ఒకటి అయోధ్య నగరం

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ నగర్) : హయత్ నగర్ ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారులు, బండారు సుధాకర్ రెడ్డి మిత్ర బృందం , ఉత్తరప్రదేశ్ అయోధ్య పర్యటనలో సంవత్సరాల చరిత్ర, ప్రపంచవ్యాప్తంగా ఉండే హిందువుల ఆకాంక్ష సౌధం- అయోధ్య రామ జన్మభూమి ఎన్నో తరాలవారికి, మానవజాతికి ఆదర్శ పురుషుడిగా నిలిచిన రాముడు జన్మస్థలంలో రామ మందిరంలో అయోధ్య బాల రాముని దర్శించుకున్న హయత్ నగర్ రియల్ ఎస్టేట్ అధిపతులు. బండారు సుధాకర్ రెడ్డి, సంకిపల్లి నరసింహారెడ్డి, బొప్పిడి అరుణాకర్ రెడ్డి, మునగాల శేఖర్ రెడ్డి, బసిరెడ్డి మల్లారెడ్డి, పొన్నాల రాజు రెడ్డి, పిశాటి వెంకటరెడ్డి, అమ్మిరెడ్డి భూపాల్ రెడ్డి, నల్లనికి కిరణ్, తదితరులు ఉత్తరప్రదేశ్ లోని అయోధ్య రామాలయంలో బాలరాముని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయోధ్య ఉత్తర ప్రదేశ్ లోని ఒక ముఖ్య పట్టణం అయోధ్యను సాకేత పురమని కూడా అంటారు. అయోధ్య భారత దేశంలోని అతి పురాతన నగరాల్లో ఒకటి విష్ణువు శ్రీరాముడిగా అవతరించిన ప్రదేశం. అయోధ్య రామాయణ మహా కావ్య ఆవిష్కరణలకు మూలం అయోధ్య ఇది ఉత్తర ప్రదేశ్ లోని ఫైజాబాద్ జిల్లాలోని ఫైజాబాద్ అనుకొని ఉన్న అయోధ్య సముద్రమట్టానికి 35 అడుగుల ఎత్తులో ఉంటుందని తెలిపారు

# శ్రీ సత్యదేవాసహిత అయ్యప్ప దేవాలయంలో అన్న ప్రసాద వితరణ

వార్తా మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 04 : చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని అయ్యప్ప దేవాలయంలో అన్న ప్రసాద వితరణను వీసం నర్సిరెడ్డి నిర్మల దంపతుల కుమారుడు కోడలు వీసం సునీల్ రెడ్డి - కావ్య దంపతుల 5వ పెళ్లిరోజు సందర్భంగా మరియు పత్రినర్సింగ్ సతీష్ గౌడ్ - రజిత దంపతుల కుమారుడు జీవన్ సాయి జన్మదిన సందర్భంగా అన్నప్రసాద వితరణ నిర్వహించినారు.ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి వేద పండితులతో ఆశీర్వాదం తీసుకున్నారు అన్నప్రసాద వితరణ దాతలు మాట్లాడుతు అయ్యప్ప మాల ప్రపంచంలో ఇప్పుడు అన్ని దేశాలలో అయ్యప్ప మాలలు వేసి దీక్షలు చేసి నిష్ఠగా ఉండి ఏక భూక్తం చేస్తు చెప్పులు లేకుండా నడిచి నేల మీదా నిద్రించం అంటే అయ్యప్ప దీవెనలు లేనిదే సాధ్యం కాదు అన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయం అధ్యక్షుడు కామిశెట్టి భాస్కర్ గురు స్వామి, గురుస్వాములు చింతల సాయిలు, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, ఉప్పు ఆంజనేయులు, బొడ్డు రాజేందర్ రెడ్డి,దేప అనిల్,సుక్క సుదర్శన్,పెద్దగోని రమేష్ గౌడ్,బోరెం రాజశేఖర్ రెడ్డి,బోరేం దయాకర్ రెడ్డి,బైరు వెంకటేశం గౌడ్, గుండెబోయిన అంజయ్య యాదవ్, చొల్లోజు పాండురంగ చారి,తిరందాసు జగన్నాథం,కుంటల శశికాంత్,పల్సం రాజేష్ గౌడ్, స్వామిదాస్, తదితరులు పాల్గొన్నారు..





## మోత్కూర్ చిల్లింగ్ సెంటర్ ని ఆకస్మికంగా తనిఖీ చేసిన

## మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనరసింహారెడ్డి

మోత్కూరు వార్త మిర్రర్ ప్రతినిధి : మోత్కూరులోని చిల్లింగ్ సెంటర్ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనరసింహారెడ్డి. ఇందులో భాగంగా అన్ని సెంటర్లలో పాలను వాటి నాణ్యతను పరిశీలించి అనంతరం ఉద్యోగుల రిజిస్టర్ బుక్ ను, రోజువారి డేటాను పరిశీలించిన రచ్చ లక్ష్మీనరసింహారెడ్డి. మా పరిశీలనలో ఎక్కడ కూడా ఎలాంటి అవ్వక తవ్వకాలు జరగలేదని నిర్ధారించి సంతృప్తిని వ్యక్తం చేశారు. మేనేజర్ మహేష్, సూపర్వైజర్లు జే. శ్రీనివాస్, బి. చంద్రయ్య, బి. శ్రీనివాస్ మరియు సిబ్బంది మధు, కిరణ్, రామ్ రెడ్డి, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## సంస్థాన్ నారాయణపూర్ కాంగ్రెస్

## పార్టీ మండల కార్యదర్శిగా ఉప్పల నాగరాజు ఎన్నిక

### ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం: ఉప్పల నాగరాజు



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ.. యువతతో కలిసి క్రీడలు నిర్వహిస్తూ యూత్ ఐకాన్ గా పేరుగాంచి, తన అన్న ఉప్పల లింగస్వామి సేవా కార్యక్రమాల్లో ముందు నడుస్తూ, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆశీస్సులతో సంస్థన్ నారాయణపురం కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శిగా ఎన్నికైన ఉప్పల నాగరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా దాదాపు 21 వేల కోట్ల రూపాయలతో దాదాపు 25 లక్షల మంది రైతులకు రెండు లక్షల రూపాయల మేరకు రుణమాఫీ చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేనని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి తీసుకెళ్తామని, రాబోయే స్థానిక ఎన్నికల్లో మండలంలో సర్పంచులు, ఎంపిటిసిలు, జెడ్పిటిసిలు, ఎంపీపీని భీమా వ్యక్తం చేశారు,నారాయణపురం మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఉప్పల నాగరాజు



## యువత అని రంగాల్లో ముందుకు సాగాలి

### ::: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నీరటి రాజ్ ముదిరాజ్

వార్త మిర్రర్ శంషాబాద్ : ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా యువత స్వయం ఉపాధి ఎంచుకొని వ్యాపార రంగంలోకి ప్రవేశించడం ఎంతో హర్షనీయమని శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముదిరాజ్ అన్నారు. బుధవారం శంషాబాద్ మండల పరిధిలోని మదనపల్లి పాత తండా గ్రామానికి చెందిన కొడవత్ నరేష్ నాయక్ నూతన బేకరీ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొని బేకరీ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకోవడం ఎంతో గర్వించదగ్గ విషయమని అన్నారు. ఇతరులపై ఆధారపడకుండా తమ కాళ్లపై తాము నిలబడడంతో పాటు మరికొందరికి ఉపాధి కల్పించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో పాలమాకుల మాజీ ఎంపీటీసీ సభ్యులు కోడవత్ రవీందర్ నాయక్, హుమ్లా నాయక్, లాలూ నాయక్, నార్సింగ్ ఏఎంసీ మాజీ డైరెక్టర్ శివరాం నాయక్, మదనపల్లి పాత తండా మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్, సేవియా నాయక్, మాజీ ఉపసర్పంచ్ ప్రవీణ్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, జమీర్, శ్రీశైలం, నాగేష్, రాజ్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప దీక్ష మాలధారణ

## స్వాముల నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 04 : శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం లో కార్యక్రమం నిర్వహించిన ఊడుగు లక్ష్మి సతీష్ గౌడ్ కుమారులు శ్రీకాంత్ గౌడ్ తరుణ్ గౌడ్ అన్నప్రసాదం నిర్వహించడం జరిగింది.వారికి కుటుంబానికి అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు ప్రసాదించాలి అని అయ్యప్పస్వామిని స్వాములు మనసారా కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో అన్నదానం నిర్వకులు తొర్పునూ రి నరసింహ గౌడ్,సన్నిధానం గురుస్వాములు చెరకు అశోక్ గౌడ్,చెవగొని మహేష్ గౌడ్, ఐతగొని శ్రీను గౌడ్,సొవ్వాజు మల్లేష్ చారి, కల్లెం నాగరాజు గౌడ్, బత్తుల మల్లేష్ గౌడ్, పోల్దాస్ రాజు,మారగొని గణేష్ గౌడ్, చెరకు రాము గౌడ్, పబ్బు శ్రీకాంత్ గౌడ్, మలిగె రవి, ఉస్కాగుల శ్రీశైలం గౌడ్, మేకల అనిల్, దేశగొని రాజు, సన్నిధానం స్వాములు మీసాల శ్రీకాంత్, జగన్, చెరకు రాకేష్ గౌడ్, మలిగె సాయి, మార్గం శేఖర్, మోహన్ కృష్ణ,మాదగోని స్వామి,హర్ష గౌడ్,ఆప్పిడి శేకర్ రెడ్డి, శివ ఆందోజు సన్నిత్ చారి, కురకుల నాగరాజు, చెవగోని శ్రవణ్, సురేష్, శ్రీకాంత్, గుండు రాజు, గంట నరేందర్ సాగర్, ఉష్కాగుల బోసు, భాను, కొండ శశి మహేందర్,తదితరులు పాల్గొన్నారు



## ట్రాక్టర్ నిర్లక్ష్యంగా

## నడపడంతో ప్రమాదంలో ఒకరి మృతి

మిర్యాలగూడ , డిసెంబర్ 4:-( వార్త మిర్రర్) : ట్రాక్టర్ నిర్లక్ష్యంగా నడపడం వల్ల జరిగిన ప్రమాదంలో షేక్ నసీర్ (42) బుధవారం మరణించాడు. వ్యాపారం చేసే నసీర్ తన మిత్రుడు నాగభైరవు వీర సీతారామరాజతో కలిసి తన కారులో గుంటూరుకు బయలుదేరగా మార్గమధ్యలో మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామ శివారులోని కీర్తి రైస్ మిల్లు వద్దకు ఉదయం సుమారు 11:30 గంటల సమయంలో చేరుకునేసరికి అదే సమయంలో వారు ప్రయాణిస్తున్న కారును నడుపుతున్న దీరావత్ సురేష్ అను వ్యక్తి తన ట్రాక్టర్ను నిర్లక్ష్యంగా నడిపి ఎటువంటి హెచ్చరికలు లేకుండా రోడ్డు మధ్యలో నుండి సడన్గా ఎడమ పక్కకు తిప్పగా కారు ఎడమ భాగం ట్రాక్టర్ ట్రాలీ వెనక భాగం తగిలి డ్రైవర్ పక్క సీట్లో కూర్చున్న షేక్ నసీర్ ఎడమ కంటిపై భాగంలో గాయాలయ్యి చికిత్స కోసం మిర్యాలగూడలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వచ్చి అక్కడ నుండి మెరుగైన చికిత్స కోసం నల్గొండకు వెళుతుండగా మార్గ మధ్యలో చనిపోయినాడనే విషయం మృతుని అన్న షేక్ నజీర్ ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లోకేష్ తెలిపారు. మృతునికి ఒక భార్య ఇద్దరు కూతుర్లున్నారని తెలిపారు.



## కల్వర్టుల నిర్మాణాల్లో

## రాజీ వద్దు.. కమీషన్లు ఇవ్వొద్దు

### కల్వకోల్ - అమీర్ పేట రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన కెఎల్ఆర్

మహేశ్వరం ప్రతినిధి వార్త మిర్రర్ డిసెంబర్ 4 : గత ప్రభుత్వంలో మాదిరిగా ఈ కాంగ్రెస్ సర్కార్ లో లంచాలు, కమీషన్ల ఉండవని కాంట్రాక్టర్లను మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హెచ్చరించారు. ఇవాళ మహేశ్వరం మండలం కల్వకోల్ నుంచి అమీర్ పేట వరకు రోడ్డు విస్తరణ, కల్వర్టుల నిర్మాణాలను కాంగ్రెస్ ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... నాణ్యమైన మెటీరియల్ వాడి రోడ్డు, కల్వర్టులు నిర్మించాలని... దశాబ్దాల పాటు మన్నిక ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.రోడ్డు నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు కిచ్చెన్నగారు. 5 కి. మీ. మేర రూ.8 కోట్లతో డబుల్ లైన్ రోడ్డు నిర్మాణం జరుగుతోంది. సీఎం రేవంత్ రెడ్డి గారి ప్రజాపాలనలో ప్రతీ గ్రామానికి రోడ్డు - ప్రతీ అమ్మకు ఇల్లు - అవ్వకు పెన్షన్ ఇవ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని లక్ష్మారెడ్డి చెప్పారు. ఈకార్యక్రమంలో భాగంగా కల్వకోల్ లో ఇటీవల మరణించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాయిని భీంరెడ్డి దశదిన కర్మలో కెఎల్ఆర్ పాల్గొన్నారు. వారి కుటుంబ సభ్యులు గోపాల్ రెడ్డి, హన్మంతరెడ్డి, భూపాల్ రెడ్డిని పరామర్శించారు కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## సీపీఎం జిల్లా కార్యదర్శిగా తుమ్మల వీరారెడ్డి



మిర్యాలగూడ , డిసెంబర్ 4:-( వార్త మిర్రర్) : సీపీఎం జిల్లా నూతన కార్యదర్శిగా తుమ్మల వీరా రెడ్డిని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మీ, పోతినేని సుదర్శన్ పరిశీలికులుగా వ్యవహరించారు. 11 మంది ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, డబ్బికార్ మల్లేష్, బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున, పాలడుగు ప్రభావతి, కందాల ప్రమీల సిహెచ్ లక్ష్మీనారాయణ సయ్యద్ హాషం, వీరేపల్లి వెంకటేశ్వర్లులను ఎన్నుకున్నారు. జిల్లా కమిటీ సభ్యులుగా పీ.నర్సిరెడ్డి, గంజి మురళీధర్, మల్ల మహేష్, పి వరలక్ష్మి, చౌగాని సీతారాములు, డి.సత్తయ్య, నన్నూరి వెంకటరమణారెడ్డి, జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, పెంజర్ల సైదులు, రాచకొండ వెంకన్న, బొజ్జ చిన్న వెంకులు, చలకాని మల్లయ్య, రొండి శ్రీనివాస్, పాదూరు శశిధర్ రెడ్డి, రెమిడాల పరశురాములు, ఎం.రవి నాయక్, ఎం.వినోద్ నాయక్, ఎండి అయూబ్, కొండేటి శ్రీను, కంబాలపల్లి ఆనంద్, నాంపల్లి చంద్రమౌళి, ఉడుగండ్ల రాములు, కర్నాటి మల్లేశం, కొండా అనురాధ, ఎండి.సలీం, జిట్ట సరోజ, రాగిరెడ్డి మంగారెడ్డి, కున్రెడ్డి నాగిరెడ్డి, చింతపల్లి బయన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.